మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి

శుక్రవారం 9 ఆగస్టు 2024 పేజీలు 8

# ప్రసాద్ స్కీం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ ,చెక్కులను పంపిణీ చేసిన కలెక్టర్ ఎమ్మెల్యే
- ప్రసాద్ స్కీం కింద నిర్మించిన పనులను త్వరగా టెండర్లు వేయండి
- ఆలయముకు సంబంధించిన కాంపౌండ్ త్వరగా నిర్మించండి





**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రసాద్ స్కీం భావనము గ్రౌండ్ ఫ్లోర్ లో మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ఈనెల 25న దేవదాయ శాఖకు అందజేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత టూరిజం శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఆలంపూర్ పట్టణంలోని జోగులాంబ దేవస్థానంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన ప్రసాద్ స్కీం భవనాన్ని జిల్లా కలెక్టర్ టూరిజం శాఖ, పురావస్తు శాఖ, రెవెన్యూ శాఖ మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రౌండ్ ఫ్లోర్ లో గల 300 మందికి సరిపడే అన్నదాన సత్రాన్ని, వంటగది, స్త్రీలు, పురుషులు వేరువేరుగా వినియోగించుకునే విధంగా నిర్మించిన మరుగుదొడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. త్రాగునీరు మరియు వంటలు చేసేందుకు ఉపయోగించుకునే విధంగా మిషన్ భగీరథ నీరు అందించాలని, అలాగే మరుగుదొడ్లు మరియు ఇతర అవసరాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇతర నీటి అవసరాలకు అనువైన స్థలం పరిశీలిస్తే బోర్ వేసేందుకు నిధులు అందజేయడం జరుగుతుందని, పట్టణంలోని మెయిన్ వాటర్ పైప్ లైన్ నుండి నీరు తీసుకోవద్దని సూచించారు. భవనంలో అసంపూర్తిగా ఉన్న దుకాణాల సముదాయ పనులను పూర్తి చేసి టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. పుష్కర ఘాట్, దేవస్థానానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. పార్కింగ్ స్థలంలో అవసరమైన పనులను చేపట్టి టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. దేవాలయ పరిసరాలను శుభ్రపరిచి, వ్యర్థ వస్తువులను తొలగించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలతో పాటు, ప్రసాద్ స్కీం భవనాన్ని, పుష్కర ఘాటు, పార్కింగ్ స్థలాలను కలెక్టర్ విస్తృతంగా పరిశీలించారు. పై అంతస్తులలో భక్తుల కోసం నిర్మిస్తున్న రూమ్ ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసి వెంటనే గ్రౌండ్ ఫ్లోర్ అందజేయాలని, మిగతా పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదర్శించారు. కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ,కలెక్టర్... షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను గురువారం రోజు అలంపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయుడు కలెక్టర్ బియ్యంతో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. షాదీ ముబారక్ చెప్పులు 9 మంది లబ్ధిదారులకు 9 లక్షల, ఒక వెయ్యి 044 రూపాయలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు 45 మంది లబ్ధిదారులకు 45 లక్షల 05,024 రూపాయలను మొత్తం 54 మంది లబ్ధిదారుల గాను 54 లక్షల0 6,264, రూపాయలను ఎమ్మెల్యే కలెక్టర్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మంజుల డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ భూపాల్ రెడ్డి, ఆర్ ఐ మాసం జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రాజెక్టు ముఖ్య అధికారి అనంతరావు, కేంద్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ డా. రోహిణి పాండే, తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, దేవదాయ శాఖ ఈవో పురేందర్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, కౌన్సిలర్లు ఇంతియాజ్ అలీ, సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలు చిందర బందరం

- శిథిలావస్థలో ఉన్నటువంటి పాఠశాల భవనం
- ఎవరైనా చనిపోతే కానీ పట్టించుకోరా!!





**ఐజ.మేజర్ న్యూస్ :** అయిజ మండలం బింగి దొడ్డి గ్రామంలో.బిజెపి.మండల.అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ప్రగల్బాలు పలికి 2023 సంవత్సరంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తానని మోసం చేసి గద్దెనెక్కిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రుల ఓట్లను వేయించుకొని ఇప్పుడు పూర్తిగా విస్మరించింది ఉదాహరణకు జోగులాంబ గద్వాల జిల్లా లో పలు పాఠశాలలో కనీస సౌకర్యాలు కూడా లేవు స్కూల్ పరిసర ప్రాంతాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి ఉదాహరణకు అయిజ మండలం బింగి దొడ్డి గ్రామ స్కూలే నిదర్శనం ఎందుకనగా మన ఊరు మన బడి.కార్యక్రమానికి ఎన్నికైన స్కూలు ఇది కానీ ఈ స్కూలుకు ఎలాంటి నిధులు రాలేదు ఎలాంటి మరమ్మత్తులు చేయలేదు లిచిన్న తేలికపాటి వర్షం వచ్చిన విద్యార్థులకు కనీసం ప్రార్థన చేయడానికి కూడా ప్రతిరోజు ఇబ్బందికరంగా ఉన్నది అలాగే విద్యార్థులు స్కూల్ గదిలోకి పాఠాలు నేర్చుకోవాలన్న చాలా ఇబ్బందిగా ఉన్నది అదేవిధంగా పరిశుభ్రత లేని విధంగా ఉన్నందున పాఠశాల ఆవరణలోకి విష సర్పాలు దోమలు, వీటికి పిల్లలు చాలా ఇబ్బందికి గురవుతున్నారు మొత్తానికి పాఠశాల ఆవరణ చిందర బందరంగ.ఉన్నది ఒక్కసారి అధికారులు కానీ నాయకులు కానీ గది చూస్తే మీకే అర్థమవుతుంది గది పెచ్చులు ఊడి అందులో ఉన్న కడ్డీలు కూడా తేలి ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి భయాందోళనలో విద్యార్థుల చదువులు ఉన్నాయి దీనిని ప్రభుత్వ అధికారులు కానీ మరియు కాంగ్రెస్ నాయకులు కానీ స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు కానీ గతంలో పాలించిన ప్రజానాయకులు కానీ పట్టించుకోవడం లేదు లిఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే విద్యార్థుల తల్లిదండ్రుల ఓట్లు మాత్రమే అవసరమైనట్లుగా పాలన సాగిస్తున్న స్థానిక అధికారులు నాయకులు , భారతీయ జనతా పార్టీ డిమాండ్ ఏమిటంటే యుద్ధ ప్రాతిపదికన స్కూల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుతూ ఏదైతే పెచ్చులు ఊడి శిథిలావస్థకు ఉందో ఆ గదులను తొలగిస్తూ దాని స్థానంలో కొత్త భవనాలను నిర్మిస్తూ అదే విధంగా ఒక్క చుక్క నీరు కూడా రాకుండా ఆ ప్రాంతానికి చర్యలు తీసుకోవాలి మరియు అన్ని పాఠశాలల పరిధిలో అవసరమైనన్ని టాయిలెట్లు ఏర్పాటు చేయాలి లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేయడం జరిగింది ఇలా ఒక బింగి దొడ్డి మాత్రమే కాదు జోగులాంబ గద్వాల జిల్లాలో చాలా పాఠశాలలో ఇలానే ఉన్నాయి వెంటనే మరమ్మత్తులు కొత్త భవనాలు నిర్మించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్వాల అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బలిగేరా శివారెడ్డి ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ స్థానిక బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే





**మక్తల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పునరావాస కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పరిశీలించారు.ముందుగా భూత్పూర్ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన%శీ% నాణ్యతను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం భూత్పూర్ రిజర్వాయర్ ను, రిజర్వాయర్ నుంచి వస్తున్న నీళ్ల ఊటను కలెక్టర్ పరిశీలించారు. భూత్పూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఈ గ్రామాన్ని పునరావాస కేంద్రంగా ప్రకటించకపోవడంతో ప్రస్తుతం గ్రామస్తులు ఉంటున్న ఊరిలోకి రిజర్వాయర్ నీళ్ళ ఊట ఊరుతోందని తద్వారా గ్రామస్థులు కొత్త నివాసాలను నిర్మించుకోలేక ,వారి జీవన విధానం అస్తవ్యస్తంగా తయారైందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ గత 20 సంవత్సరాలుగా సమస్య ఉందని, పాత ఫైల్ ను చూసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వైపు నుంచి, పొలిటికల్ వైపు నుంచి సహాయం తీసుకుంటామని ఆమె చెప్పారు. అనంతరం జూరాల ప్రాజెక్టు ముంపు గ్రామాలైన అనుగొండ, ఆంకెన్ పల్లి,గడ్డంపల్లి, దాధన్ పల్లి గ్రామాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పర్యటించిన జిల్లా కలెక్టర్ స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా అనుగొండ క్లస్టర్ లోని గడ్డంపల్లి రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు. జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వెనక జలాలు వలన గ్రామాల్లోకి మొసళ్ళు,పాములు, తేళ్ళు తదితర విషపూరితమైన జంతువుల వలన ప్రజల ప్రాణాలకు ఇబ్బంది అవుతుందని, జి.ఓ. నెం.1050 ద్వారా అనుగొండ, అంకెన్ పల్లి, దాధన్ పల్లి గ్రామాలకు పునరావాస కేంద్రాలుగా ప్రకటించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు సుమారుగా 15 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేయక,నూతన ఆర్ అండ్ ఆర్ సెంటర్ లు ఏర్పాటు చేయక పోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే అభ్యర్థన పై స్పందించిన కలెక్టర్ పునరావస కేంద్రాల సమస్యల వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా అంతకు ముందు జిల్లా కలెక్టర్ మక్తల్ చెరువు కట్టపై మున్సిపల్ దుకాణ సముదాయం నిర్మాణం కోసం ఎమ్మెల్యే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్,యస్ డి సి,ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
9 ఆగస్టు 2024

### స్వచ్ఛదనంబి పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో పద్మావతి



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో పద్మవతి చిట్యాల గ్రామపంచాయతీని సందర్శించారు. గ్రామంలో డోర్ టు డోర్ సందర్శించి ప్రజలు మలేరియా,డెంగు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. అలాగే పరిసరాలు కూడా ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘువ ,.ఎంపీ ఓ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సాయి స్టీల్ బ్యాంకు ను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి రూరల్ , మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ చిట్యాల గ్రామపంచాయతీ ని సందర్శించి శ్రీ సాయి స్టీల్ బ్యాంక్ ని ప్రారంభించారు. చిట్యాల గ్రామపంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి ,ఎంపీడీవో రాఘువ, ఏపీడి భీమయ్య, ఎంపీ ఓ సుదర్శన్, ఏపిఎం వెంకన్న, పీఎస్ సుస్మిత పాల్గొన్నారు.

### నూతన పాఠశాల భవనం నిర్మాణం చేపట్టండి.. కడా అధికారికి వినతిపత్రం అందజేత..



**కోస్గిమేజర్ న్యూస్:** కులడానికి సిద్ధంగా ఉన్న.పాఠశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,దాని స్థానంలో కొత్త భవనం నిర్మించాలని బీజేపీ నాయకుడు శ్రీనివాస్ కడా అధికారి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గురువారం కోస్గికి వచ్చిన ఆయనకు మున్సిపాలిటీలోని తిమ్మాయిపల్లి ప్రధాన రహదారి నుండి 33 ఫీట్ల రోడ్డు వేయాలని సర్వే రిపోర్ట్ ప్రకారమే రోడ్డు వేయాలని వినతిపత్రంలో కోరారు. ప్రజల అభిప్రాయాలను పరిశీలించి సర్వే చేసి రోడ్డు వేయాలని,అదే విధంగా సంపల్లీ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉందని,ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి వున్నదని వర్షం పడితే పై కప్పు నుండి వర్షపు నీరు స్కూల్ లోపలికి రావడం జరుగుతున్నదని తెలిపారు. 56 మంది పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తొందర్లోనే ప్రభుత్వం,విద్యాశాఖాధికారులు,నూతన పాఠశాల భవనం నిర్మాణం చేయాలని అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

### ఫ్రెండ్స్ యువజన సంగం ఆధ్వర్యంలో ఆటల పోటీ లు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొన్నూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ యువజన సంగం వ్యవస్థాపకులు నందిమల్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు జడ్పీహెచ్ఎస్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఆగష్టు 15 స్వాత్రంత్ర దినోత్సవం సందర్బంగా ఆనవయితీగా ప్రతి సంవత్సరం ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు క్రీడల పట్ల ఉత్సాహం పెరగాలని యువజన సంఘం సభ్యులు గేమ్స్ సెక్రటరీ కాకి మహేష్,నాయిని నవీన్ ఆటల పోటీలు నిర్వహించారు.

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య నాయుడు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మరాజు, అంగన్వాడి టీచర్లు సంగీత, భారతి, చెన్నమ్మ , ఆశా కార్యకర్తలు శివలీల, సుగుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**మదనాపురం, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకొలు గ్రామ శివారులో గల జూరాల లెఫ్ట్ కెనాల్ లో ఒక గుర్తుతె లియని శవం లభ్యమైనట్లు ఎస్ ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. మృతదేహం పై తెలుపు రంగు బనియన్ , బ్రౌన్ డ్రాయర్, లుంగీ ధరించబడి ఉందని, వయస్సు దాదాపుగా 45 నుండి 50 సంవత్సరాలుగా ఉండవచ్చునని,ఎవరైనా గుర్తు పట్టినచో మదనాపూర్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

# పది రూపాయల కాయిన్ చెల్లుబాటు అయ్యేనా...

- అందుబాటులో లేని పది రూపాయలు నోట్లు..
- పది కాయిన్ తీసుకునేందుకు జంకుతున్న జనాలు..
- వ్యాపారుల దగ్గర పేరుకుపోయిన పది కాయిన్స్..
- బ్యాంక్ అధికారులు ప్రజల కు అవగాహన కల్పించాలి.







**కోస్గి మేజర్ న్యూస్:** ప్రతి కోనుగోలు చిల్లర తో ముడిపడి ఉంది.ఏ చిన్న వస్తువు కొన్న వంద,ఐబై పది,ఇరవై రూపాయల నోట్లు ఇవ్వడం పరిపాటి,వస్తువు కొన్న తరువాత మిగతా డబ్బుల ను ఇచ్చేటప్పుడు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.మార్కెట్లో పది రూపాయలు నోట్లు చెలామణి అవుతున్నాయి.ప్రస్తుతం పది,ఇరవై రూపాయల నోట్లు తగ్గడంతో అసలు సమస్య మొదలయ్యింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు తయారు చేసిన పది రూపాయల కాయిన్ తీసుకోవడానికి ప్రజలు జంకుతున్నారు. రూపాయి,రెండు,ఐదు రూపాయల బిల్లలు విరివిగా మార్కెట్లో చెల్లుబాటు అవుతున్న పది రూపాయలు బిల్లలు తీసుకోవడానికి ప్రజలు భయపడుతున్నారు. అవగాహన రాహిత్యంతో అటు వ్యాపారులు ఇటు ప్రజలు పది రూపాయలు కాయిన్ ను మనుగడలో లేకుండా చేశారు.దేశంలో అనేక చోట్ల పది రూపాయలు బిళ్ళ చెలమణిలో ఉన్నపటికీ తెలంగాణలో మాత్రం చాలా చోట్ల చెలామణి కావడం లేదు.వ్యక్తిగత కనుగోళ్లకు వ్యాపారుల దగ్గరకు వెళ్లే వినియోగదారులకు వ్యాపారులు చిల్లర మార్చి ఇచ్చేటప్పుడు వినియోగదారుడు పది రూపాయలు బిళ్ళను తీసుకోవడం లేదు.అందుకు తోడు మార్కెట్లో పది,ఇరవై రూపాయల నోట్లు కూడా లేకపోవడంతో చిరిగిన నోట్లు తీసుకోవడానికి వ్యాపారులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఈ సమస్య మరింత ఎక్కువగా వుంది.గ్రామీణ ప్రాంతాల్లో జనాలు పది రూపాయ బిళ్ళను తీసుకోవడం మానేశారు.పది రూపాయలు కాయిన్స్ తయారు చేసింది భారతీయ రిజర్వ్ బ్యాంకు అదే విదంగా రూపాయి,రెండు,ఐదు రూపాయలను కూడా తయారు చేసింది.చిన్న రూపాయల బిల్లలు చెలామణి అవుతునప్ చిన్న రూపాయల బిల్లలు చెలామణి అవుతునప్పుడు పెద్దవి కూడా చెలామణి లో ఉండాలి.అలా కాకుండా ప్రజలు,వ్యాపారుల మధ్య అవగహన లేకపోవడంతో పది రూపాయలు కాయిన్ మనుగడ ప్రశ్నర్థకంగా మారింది.బ్యాంక్ అధికారులు పది కాయిన్ చెల్లుబాటుపై ప్రజల కు అవగహన కల్పించాలి. **అభిప్రాయం** : పది రూపాయల బిళ్ళను తీసుకోవడం లెదు. భాస్కర్, తిరుమల హెూటల్,కోస్గి. హెూటల్ కు వచ్చే ప్రజలకు చిల్లర డబ్బులు ఇచ్చే సమయంలో పది రూపాయ కాయిన్ ఇస్తే తీసుకోవడం లేదు. నా దగ్గర సుమారు పది వేల రూపాయలకు పైగా పది రూపాయల కాయిన్స్ ఉన్నాయి. వాటిని చిల్లర మార్చి ఇచ్చేటప్పుడు తీసుకోవడం లేదు. దీనిపై బ్యాంక్ అధికారులు ప్రజలకు,వ్యాపారులకు అవగహన కల్పించాలి.

## క్రీడ న్యాయస్థానంలో వినేష్ పోగట్ కు న్యాయం జరగాలి.

- బి ఆర్ యస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మద్దతుగా భారీ ర్యాలీ.






**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ పట్టణంలో భారత మహిళ రెజ్లర్ వినేష్ పొగట్ కి మద్దతుగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బి ఆర్ ఎస్ యు ప్రధాన కార్యదర్శి తుపత్రాల వీరేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బి ఆర్ ఎస్ యు జిల్లా కోఆర్డినేటర్ మాల మల్లికార్జున్ పాల్గొన్నారు. ఒలింపిక్ క్రీడల్లో రెజ్లింగ్ 50 కేజీల విభాగంలో దినేష్ పొగట్ తన విరోచిత పోరాటంతో ఫైనల్ కు చేరడం జరిగిందని అన్నారు. ఫైనల్లో ఆమెను బరువు ఎక్కువగా ఉంది. అనే ఉద్దేశంతో పోటీ నుండి ఆమెను డిస్క్ క్వాలి పై చేయడంతో చాలా బాధాకరం అన్నారు. ఆమె ను ఫైనల్ లో ఆడించాలని వినేష్ పోగొట్టు కి మద్దతుగా నిలుస్తామని మాల మల్లికార్జున్ అన్నారు. అనంతరం ఐజా చౌరస్తా నుండి ఐజా బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, కొత్త బస్టాండ్ కూడలి నందు మానవహారం నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది. భారత రెజ్లర్ వినేష్ పోగట్ ప్యారిస్ లో జరుగుతున్న ఒలింపిక్ 2024 లో తన పోరాట క్రీడా స్ఫూర్తితో ఎంతోమంది క్రీడాకారులను ఓడించి 50 కేజీల విభాగంలో ఫైనల్ కు చేరడం జరిగిందన్నారు. కుట్రలో భాగంగనా లేక ఆమెను ఫైనల్ పోటీలో ఆడించకుండా బరువు ఎక్కువ ఉందని, పోటీ నుండి తప్పించడం నిజంగా యావత్ దేశానికే అవమానకరమని వారు ఈ సందర్భంగా మాట్లాడారు.

## బిటి రోడ్ వేయాలి - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు



**అలంపూర్ మేజర్ న్యూస్:** గుందిమళ్ళ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ప్రాథమిక పాఠశాల వరకు బిటి రోడ్ వేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు కోరారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యలో గుందిమళ్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై సర్వే నిర్వహించరు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి స్కూల్ వరకు బిటి రోడ్ కోసం గతంలో భూమి పూజా చేసిన ఇంతవరకు రోడువేయలదని ప్రస్తుతం వర్షాకాలంలో రోడ్ పై వర్షం నీరు నిలిచి చెరువును తలపిస్తోందని విమర్శించారు.స్కూల్ విద్యార్థులు ప్రజలూ నడవడానికి నరకయాతన అనుభవిస్తున్నారని పాలకులు అధికారులు స్పందించి తక్షణమే రోడ్ వేయాలని డిమాండ్ చేశారు.బురదనిటిలో ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. రోడ్ వేయని పక్షంలో ప్రజలను సమీకరించి ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రాజు ఆంజనేయులు చాంద్ బాషా వెంకటేశ్వర్లు నరసింహా నాగరాజు నరసింహా రెడ్డి తదితరుల పాల్గోన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీలను జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజుల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామాలలో ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం గుణిమల్ల బుక్కాపురం కోనేరు గ్రామాలలో సర్వే నిర్వహించారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఉపాధి కూలీలకు డబ్బులు పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కూలీలతో కలిసి గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. గుందిమల్ల గ్రామ కమిటీ ఎన్నిక: గ్రామ అధ్యక్షులుగా చాంద్ భాషా ,ప్రధాన కార్యదర్శిగా తెలుగు రామాంజనేయులు, బుక్కాపురం గ్రామ కమిటీ కార్మిక సంఘం అధ్యక్షులుగా నాగమద్దయ్య ,ప్రధాన కార్యదర్శిగా సూరారెడ్డిలను ,ఎన్నుకున్నారు. కోనేరు గ్రామ కమిటీ కార్మిక సంఘం అధ్యక్షులుగా చిన్న చెంచన్న ,ప్రధాన కార్యదర్శిగా నరసింహ ,గ్రామ కమిటీ సభ్యులుగా కాశన్న ,మద్దిలేటి ,చంద్రుడు ,అయ్యన్న, శేషన్న ,పెద్ద రాముడు ,కె రాముడు, నాగేంద్ర ,శేఖర్ గౌడ్ ,గణపతి రెడ్డి ,జగదీశ్ రెడ్డి, భూషణ ,వెంకటేష్, స్వాములు ,వెంకటస్వామి, సుగుర్ తదితరులను ఎన్నుకున్నారు.

## సంగబండ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నింపాలి. - మాజీ యంపీటీసీ జి.బలరాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా మండలంలోని సంగబండ వద్ద నిర్మించిన సంగబండ రిజర్వాయర్ ను పూర్తి స్థాయిలో నింపిన తర్వాతనే, గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయాలని మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి డిమాండ్ చేశారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 3.36టిఎంసి లు ఉండగా, ప్రస్తుతం 2.6టియంసి ల నీటి నిల్వ మాత్రమే ఉందన్నారు. అయినప్పటికీ అధికారులు నీటిని చెరువులకు వదలకుండా, గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఇంకా దాదాపుగా ఒక టియంసి నీరు రిజర్వాయర్ లో నింపే అవకాశం ఉందన్నారు. కర్ణాటకలోని చేలేడ్ గ్రామం రిజర్వాయర్ నీటితో మునకకు గురవుతున్నదని, ఆ గ్రామంలో దాదాపు 150ఎకరాల భూములకు నష్ట పరిహారం అందిస్తే సంగబండ రిజర్వాయర్ ను పూర్తి స్థాయిలో నింపవచ్చన్నారు. అధికారుల ముందు చూపు లేకపోవడంతో కృష్ణా నది నుంచి ఎంతో ప్రజా ధనాన్ని వెచ్చించి రిజర్వాయర్ లోకి నింపిన వరదనీటిని మళ్లీ కృష్ణా నది లోకి వదిలే పరిస్థితి నెలకొందన్నారు. అలా కాకుండా మక్తల్, మాగనూర్ మండలాల్లోని చెరువులకు సాగునీటిని విడుదల చేసి, చెరువు ఆయకట్టు భూములకు సాగులోకి తీసుకు రావాలన్నారు. వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందించకుండా నీటిని వృథాగా నదిలోకి పోనివ్వడం సరికాదన్నారు.

## ఘనంగా తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు..



**కోస్గిమేజర్ న్యూస్:** కొడంగల్ నియోజక వర్గ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కోస్గి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం నాడు శివాజి చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గములో ప్రజల పక్షాన వుంటూ నిరుపేదలకు అండగా తన సేవలు అందిస్తున్న తిరుపతి రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్ల విజయ కుమార్,అన్న కిష్టప్ప, రఘువర్షన్ రెడ్డి, నాగులపల్లి నరేందర్, బెజ్జు రాములు, తుడుం శ్రీనివాస్, ఇద్రిస్, భాను నాయక్, భీమ్ రెడ్డి, ఎజాజ్, విద్యాసాగర్ తదితరులు వున్నారు.

## కాకర్లకు అయ్యప్ప భక్తుల ఘన సన్మానం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్యకు కర్ణాటక రాష్ట్రం గురుమిట్కల్ అయ్యప్ప గురు స్వాములు అయ్యప్ప దేవాలయ సన్నిధానంలో గురువారం ఘనంగా సన్మానం చేశారు. నీ గానమే నా ప్రాణం 41 భజన కార్యక్రమం సందర్భంగా గురుమిట్కల్ గురు స్వాములు బుగ్గప్ప, నరసప్ప, ముదేలి గురుస్వామి దేవేంద్రప్ప, నరేష్ ఈ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. అయ్యప్ప దీక్ష రాష్ట్ర వ్యవస్థాపకులు రాజేష్ పాండే ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అయ్యప్ప గురుస్వాములు అప్పి గురుస్వామి, జంగిటి వెంకటేష్,బట్టి తిమ్మన్న, బొంబాయి సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే జనవరి అయ్యప్ప మాల దర్శన సమయం లో ప్రత్యేక సన్నిధానాలు ఏర్పాటు చేసేందుకు అందరూ కృషి చేయాలని వారు కోరారు. అంతేకాక రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం సన్నిధాన ఏర్పాటుకు కృషి చేయాలని వారు కోరారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నాల్గవ రోజు ఎంపీడీవో వీ కృష్ణయ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండలంలోని పరిసర గ్రామాల్లో ఆరోగ్యం పట్ల అవగాహన, పారిశుధ్యం, పరిశుభ్రత విషయాల్లో భాగంగా రాంలాల్ మండల ప్రత్యేక అధికారి గారితో కలిసి జమిస్తాపూర్, పర్వతాపూర్ గ్రామాలను సందర్శించి పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల విద్యార్థులతో విద్య, భోజనం గురించి తెలుసుకోవడం, జమిస్తాపూర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ మొదటి రోజు విద్యార్థులచే వనమహోత్సవంపై వ్రాసిన ఎస్సే రైటింగ్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. రాకొండ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించుటకు, గ్రామంలో పారిశు ధ్య పనులు చేయించుటకు గ్రామ ప్రత్యేక అధికారి గారికి సూచించడం జరిగింది. లక్నారం గ్రామంలో పాఠశాల ఆవరణ యందు పారిశుధ్య పనులు చేయించడం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి ఆరోగ్యంగా వుండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలపై హెల్త్ సూపెర్వైజర్, ఏ ఎన్ ఎమ్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. గోలగుండం గ్రామంలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తీయించడం జరిగింది. ఈ సందర్శనలో లింగయ్య, ఎంపీఓ, గ్రామాల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు, %ూచీవీం% మరియు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది.

# శాంతి భద్రతల పరిరక్షణలో డయల్ - 100 సేవలు కీలకం:



- సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకోవాలి
- బాధితుల సమస్యలను పరిష్కరించే దిశగా విచారణ చేపట్టాలి
- పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలి
- బ్లూ కోట్స్ డయల్ 100 సిబ్బందితో డయల్-100 పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహాయ సహకారాలు అందించే సదుద్దేశంతో ప్రారంభించబడిన డయల్ 100 సేవల నిర్వహణ పై ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బ్లూ కోట్స్ సిబంధితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొని సిబ్బందికి బ్లూ కోట్స్ వాహనాలను ప్రొజెక్టర్ ద్వారా వాహనాలు తిరిగే రూట్ మ్యాప్ ను, సమయాన్ని చూపిస్తూ పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... శాంతి భద్రతలు పరిరక్షించడంలో బ్లూ కోట్స్ సిబ్బంది సేవలు ఎంతో కీలకం అని ఎస్పీ గారు తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్కు డయల్ 100 ద్వారా వచ్చిన కాల్స్ కి బ్లూ కోట్స్ సిబ్బంది వీలైనంత త్వరగా స్పందించి సంఘటన స్థలాన్ని చేరుకోవడం ద్వారా నేరం యొక్క తీవ్రతను వీలైనంతవరకు తగ్గించవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా డయల్ 100 కాల్ వచ్చినప్పటినుండి త్వరగా సంఘటన స్థలాలకు చేరుకునేంతవరకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తర్వాత బాధితులకు న్యాయం చేకూరే విధంగా విచారణ చేపట్టాలని, సమస్య పెద్దదైతే ఉన్నతాధికారులకు సమాచారం అందించి స్టేషన్ సిబ్బందిని వినియోగించుకొని సమస్యను పూర్తి చేయాలని సూచించారు. డయల్ 100 కు వినియోగించే టాబ్ లాను జాగ్రత్తగా వినియోగించి 24 గంటలు నెట్వర్క్ లో అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి అని తెలిపారు. సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ డయల్ - 100 విధులను నిర్వర్తించడం ద్వారా రాష్ట్ర పోలీసుల కీర్తి, జిల్లా పోలీసుల కీర్తి ఉన్నత స్థానాలకు ఎదుగుతుందని అలాగే ఒక్కరూ తప్పు చేస్తే యావత్ పోలీసు మొత్తానికి చెడ్డ పేరు వస్తుంది అని కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. రాత్రి సమయాలలో, ముఖ్యంగా పట్టణాల ప్రాంతాలలో గస్తీ లు నిర్వహిస్తూ ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ మొబైల్ ద్వారా, టాబ్ ల ద్వారా, లేదా సెట్ ద్వారా కమ్యూనికేషన్ సమాచారాన్ని సంబంధిత సిబ్బందికి చేరవేసి ప్రజల వద్దకు త్వరగా చేరుకునే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి ఉద్యోగపరంగా ఎటువంటి సమస్యలున్న నేరుగా నన్ను సంప్రదించవచ్చని తెలియజేశారు. అనంతరం బ్లూ కోట్స్ సిబంది వాహనాలను ఇన్స్పెక్షన్ నిర్వహించి వాహనాలకు సంబంధించి ఎలాంటి రిపేర్స్ ఉన్న ఎంటిఓ కు చెప్పాలని వాటిని వెంటనే రిపేర్ చేయించడం జరుగుతుందని సూచించారు. వాహనాలను ప్రతిరోజు శు భ్రపరుస్తూ, సమయానికి సర్వీసింగ్ చేయిస్తూ, కండిషన్లో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, డయల్ 100 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి -ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్





**చారకొండ: మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని శాంతిగూడెంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాట్టారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఇండ్ల నుంచి మురుగునీరు బయటికి రాకుండా ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు . సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు శుభ్రత పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా విరివిరిగా మొక్కలు నాటి సంరక్షిస్తే కాలుష్య నివారణకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డంపింగ్ యార్డ్ ను పరిశీలించి గ్రామాల్లో తడి పొడి చెత్తను సేకరించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి ఎండి అల్తాఫ్అహ్మద్ , ఆశకార్యకర్త, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు పాముకాటు చికిత్స కోసం వెళుతుండగా రోడ్డు ప్రమాదం





**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం సింగారం గేట్ సమీపంలో దత్తా బృందావన్ కాలేజీ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాము కాటుకు గురైన మహిళను బైకు పై జిల్లా హాస్పిటల్ కు తీసుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఊట్కూర్ మండలానికి చెందిన యర్గట్ పల్లి గ్రామానికి చెందిన సుజాత రెండు మూడు రోజుల క్రితం పాము కాటుకు గురైంది. దీంతో హాస్పిటల్ కు చికిత్స వెల్లగా గురువారం మరోసారి చికిత్స కొరకు ఆస్పత్రికి యర్గట్ పల్లి గ్రామానికి చెందిన అభి(24) అనే యువకుడు బైక్ పై తీసుకు వెళ్తుండగా సింగారం గ్రామ స్టేజ్ దగ్గరలో ఉన్న దత్త బృందావన్ కాలేజ్ సమీపంలో రోడ్డుకు అడ్డ వచ్చిన ఎద్దులను తప్పించబోయి బైకు అదుపు తప్పడంతో ప్రమాదవ షాత్తు యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయాలతో ఉన్న సుజాతను ఆస్పత్రికి పంపించినట్లు స్థానికులు తెలిపారు. నారాయణపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొందల్ కుంట గ్రామంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు బీసీ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు సేలేటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీ సేన జిల్లా అధ్యక్షులు సేలేటి వెంకటేష్ మాట్లాడుతూ... పండుగ సాయన్న అత్యంత ధీరునిగా సాహసవంతునిగా ఎదిగిన సాయన్న చిన్ననాటి నుంచి అన్యాయాలను ఎదిరించి పేదల పక్షాన నిలబడ్డాడని. అంతేకాకుండా ప్రజలను దోపిడీ చేస్తున్న భూస్వాములకు ఎదురు తిరిగి దోచుకున్న ధనాన్ని ధాన్యాన్ని తన దగ్గర దాచుకోకుండా పేదలకు పంచిపెట్టిన వీరుడు అని కొనియాడారు. ఆదిపత్య శక్తులపై యుద్ధం చేసే క్రమంలో ప్రజలను చైతన్యం చేసేవాడు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ ఆపద వచ్చినా వెన్నంటే ఉండేవాడని అని సెలేటి వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో నీరటి వెంకటేష్, బైరంకొండ వెంకటయ్య,బొడ్రాయి నర్సిములు,పెద్ద ఆంజనేయులు, కే. నర్సిములు,గుర్రం వెంకటయ్య, గుడిసె నరసింహులు, పెద్ద కథలప్ప తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధదేవ్ బట్టాచార్యకు మక్తల్ ఏరియా కమిటీ నివాళులు



మక్తల్ మేజర్ న్యూస్ : సిపియం పార్టీ మక్తల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటిస్తూ నివాళు లర్పించడం జరిగింది. సిపియం పార్టీ అగ్ర నాయకుడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య శ్వాస సంబంధ సమస్యతో ఆసుపత్రిలో చనిపోవడం జరిగింది. సిపియం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ...బుద్ధదేవ్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి సిపియం పార్టీకి తీరని లోటని పార్టీ నాయకునిగా ముఖ్యమంత్రిగా నిలుపుకున్నటువంటి గొప్ప వ్యక్తి అని అన్నారు. ఏరియా కమిటీ కార్యదర్శి పి ఆంజనేయులు సిపియం జిల్లా కమిటీ సభ్యులు గోవింద్ రాజు, ఆంజనేయులు పార్టీ సీనియర్ నాయకుడు భరత్ కుమార్ వి.వెంకటయ్య, లక్ష్మణ్ ఎస్ ఎస్ ఆంజనేయులు, మంగలి సూర్య ప్రకాష్, గజలప్ప, చంద్రాములు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
9 ఆగస్టు 2024

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు కల్వకుర్తి పట్టణం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన ఎండి హుస్సేన్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకోవడం జరిగిందని, పట్టుబడిన వ్యక్తిని కోర్టులో హాజరుపరచగా కల్వకుర్తి న్యాయమూర్తి హుస్సేన్ కు మూడు రోజుల జైలు శిక్ష తో పాటు వంద రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి వెల్లడించారు, మద్యం తాగి వాహనాలు నడప రదని, సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని ఎస్సై సూచించారు.

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశిరెడ్డి రాంరెడ్డి, వెంకటయ్య, మూటపురం నాగరాజు తదితరులు గురువారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత దేశ కీర్తిని పెంపొందించిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, నరసింహ, శ్రీశైలం, రామకృష్ణారెడ్డి, శ్రీను, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## కేరళ రాష్ట్ర వై నాడు బాధితులకు విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నేతలు.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో కేరళ రాష్ట్ర వైనాడు బాధితులకు సహాయార్థం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని వైనాడు జిల్లాలో వరద బాధితులకు సహాయం అందించేందుకు అచ్చంపేట పట్టణంలోని ప్రతి షాప్ టు షాప్ తిరిగి విరాళాలు సేకరించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయనాడులో కొండ చర్యలు విరిగిపడి వర్ష బీభత్సం సృష్టించి వయనాడులో 350 మంది పైచిలుకగా మరణించారని వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి విరాళాలు సేకరణ చేస్తున్నామని అన్నారు. కానీ దురదృష్టం ఏమిటంటే కేంద్రంలో ఉన్న బిజెపి నాయకులు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కేరళ రాష్ట్రానికి మేము ముందస్తుగానే ప్రమాదం ఉంది అని హెచ్చరించామని అంటున్నారు. కానీ ఇదంతా కేంద్ర ప్రభుత్వంశుద్ధ అబద్ధం ప్రచారం చేస్తుందన్నారు. విపత్తులు జరిగినప్పుడు రాజకీయాలు చేయడం మాని ప్రజలను ఎలా ఆదుకోవాలని ఆలోచన చేయడం గొప్ప విషయమని అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అటువంటి ఆలోచనలను పక్కకు పెట్టి కేరళ రాష్ట్ర వైనాడు బాధితులను ఆదుకోవాలని సూచించారు. తెలంగాణ సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అందరూ దాతలు ముందుకు వచ్చి కేరళ రాష్ట్ర వైనాడు బాధితులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికే సినిమా హీరోలు కొంతమంది దాతలు అందరు కూడా ముందుకు వచ్చి వైనాడు బాధితులను ఆదుకుంటా ఉన్నారని, అందరు కూడా ప్రజలందరూ కూడా ముందుకు వచ్చి కేరళ వరద బాధితులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున్, హరి, కెవిపిఎస్ నాయకులు సంతోష్, కార్తీక్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ.నిర్మల, పార్వతమ్మ, శివలీల ,రజిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జైన మత గురువుకు నివాళులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సిలో ఇటీవల మరణించిన జైనమత గురువు విజయ్ రాజ్ తిలక్ (102 ) కు గ్రామస్తులు గురువారం సంతాప సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆధ్యాత్మికతతో నడయాడిన గురువు జైనమత దేవాలయాన్ని నిర్మించి భౌతికంగా లేకపోయినా ఆయన చూపిన మార్గాలు, ఆశయాలను కొనసాగించాలని ఆయన శిష్యువు బాల్రాజ్ తిలక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ,యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న 44వ నోము పూర్ణిమ గాయత్రి యజ్ఞోపవి తధారణ.

**- అన్నదాన కార్యక్రమానికి క్వింటాల్ బియ్యం విరాళంగా అందించిన గోపు రాఘవేందర్.**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19 వ తేదీ సోమవారం రోజున 44 వ నూలు పూర్ణిమ గాయత్రి యగ్నోపవీతధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు పద్మశాలి సంఘం నేతలు నిశ్చయించారు అని పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీయులు ప్రతి ఇంటికి తిరుగుతూ ఆహ్వాన పత్రికను ఇవ్వడం జరిగిందని. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించేందుకు నడింపల్లి వాస్తవ్యులు గోపు రాఘవేందర్ 1 క్వింటాలు బియ్యం, మరియు పద్మశాలి కుల బంధువులకు విరాళం ఇవ్వడం జరిగిందని. ఈ సందర్భంగా 18 వ తేదీ ఆదివారం రోజు సాయంత్రం పార్వతి పరమేశ్వరులను అశ్వవాహన రథంపై ఊరేగింపుగా మహిళల కోలాటాలు, భజనలతో అచ్చంపేట నగర పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లడం జరుగుతుందని. 19 వ తేదీ ఉదయం 8 గంటలకు గాయత్రి ధారణ కార్యక్రమం, 11 గంటలకు సర్వసభ్య సమావేశం.తదుపరి అన్నదానం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్, మ్యాకల సత్యనారాయణ, గుర్రం మల్లికార్జున్, రంగ రాజు, గంజి రమేష్, మాకం సైదులు, కుకుడాల శ్రీనివాసులు, సాక వెంకట్ లు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని ప్రైవేట్ స్కూల్ హాస్టల్ లను తక్షణమే మూసివేయాలి.

**- సంక్షేమ హాస్టల్ పైన జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువు. (డివైఎఫ్ఐ).**




**అచ్చంపేట మేజర్ న్యూస్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ స్కూల్ హాస్టల్ అను తక్షణమే మూసివేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శివ వర్మ ప్రభుత్వ అధికారులని డిమాండ్ చేశారు.స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు అధ్యక్షతన గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బి.మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రవేట్ స్కూల్ హాస్టల్ లను తక్షణమే అధికారులు మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్ కి గుర్తింపు లేకుండా ఎక్కువమంది విద్యార్థులని నమోదు చేసుకొని వేల ఫీజులు దండుకుంటున్నారని వారు అన్నారు. ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుంచి 30 నుంచి 60 వేల వరకు హాస్టల్ ఫీజులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రైవేటు హాస్టల్లో కనీస మౌలిక వసతులైన త్రాగునీరు బాత్రూములు లైట్లు స్టేషనరీ వసతులు కల్పించకుండా ఇరుకు ఇరుకు గదుల్లో విద్యార్థులని ఉంచుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు హాస్టల్లో కుళ్ళిపోయిన తక్కువ ధరగల సామానులను తీసుకువచ్చి విద్యార్థులకి నాసిరకమైన భోజనం పెడుతూ అధిక డబ్బులు వసూలు చేస్తూ యజమాన్యం జేబులు నింపుకుంటున్నారని వారు విమర్శించారు. సంక్షేమ హాస్టల్లో మెనుపాటించకుండా విద్యార్థులకి నాసిరకమైన భోజనం అందిస్తున్నారని వారు ఆరోపించారు. నాసిరకమైన భోజనం అందించడం వల్ల సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సమస్యలు జిల్లా వ్యాప్తంగా విస్తృమిస్తున్నాయని వారు ఆరోపించారు. ఇలాంటి సమస్యలు జిల్లా వ్యాప్తంగా వస్తున్నప్పటికీ జిల్లా అధికారుల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో కరువైందని వారు మండిపడ్డారు.ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ హాస్టల్ లను మరియు సంక్షేమ హాస్టలను అధికారులు స్పందించి పర్యవేక్షణలను చేసి సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్ హాస్టల్ పైన మరియు సంక్షేమ హాస్టల్లో పైన సర్వే చేసి పూర్తిస్థాయిలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు, ఉపాధ్యక్షులు శివశంకర్,జిల్లా సహకార దర్శి సురేష్, కమిటీ సభ్యులు సురేష్, నరేష్లు, పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్ ) లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**- సీఎంఆర్ రైస్ సకాలం లో అందజేయని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం**

**- ప్రతి మిల్లు నుండి రోజుకు రెండు ఏసీకేల బియ్యాన్ని ఎఫ్సిఐకి అందించాలి**

**- అదనపు కలెక్టర్ కె .సీతారామారావు**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 30లోపు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్ ) లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు రైస్ మిల్లర్లకు ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో , రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో 2023-24 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని త్వరిత గతిన మిల్లింగ్ చేసి ఎఫ్సీఐకు బియ్యం నిల్వలు అందించేలా రైస్ మిల్లర్లు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువులోగా సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు ప్రతి రైస్ మిల్ రెండు ఎసికెల బియ్యాన్ని అందజేయాలని ఆదేశించారు. ఇట్టి విషయమై అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైస్ మిల్లుల వారీగా పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరపాలన్నారు. ఇంకా ఇవ్వాల్సిన సీఎంఆర్ మేరకు రోజువారి ప్రణాళికతో మిల్లింగ్ జరిపి డెలివరీ చేయాలని మిల్లర్ల కు సూచించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిర్ణీత సమయంలోగా అందజేయని వారిపై 6ఏ కింద కేసులు బుక్ చేస్తామని, మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. 49048 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వాల్సి ఉండగా 10730 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యాన్ని నేటి వరకు అందించగా 38318 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం ఇంకా రావాల్సి ఉందని తెలిపారు. ఇప్పటివరకు 21.88 శాతం మాత్రమే సీఎంఆర్ పూర్తయిందని, మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, డిఎం ఆఫీస్ ఏయం రాజేందర్ జిల్లాలోని రైస్ మిల్లర్లు డిటిఎస్లు తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లర్ వినేష్ పొగట్ పై అనర్హత వేటు బాధాకరం.

**- సాంకేతిక కారణాలతో పోటీ నుంచి తప్పించడం దురదృష్టకరం. - భారత రెజ్లర్లపై ఏదో కుట్ర జరుగుతుంది.**

**- పోగట్ అనర్హత పట్ల భారత రెజ్లింగ్ సమాఖ్య విచారణ జరిపించాలి.**

**- మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి - ఎడ్మ శ్రీను యాదవ్.**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** పారిస్ లో జరుగుతున్న ఒలంపిక్స్ క్రీడా పోటీలలో భారత పతక ఆశదారి రెజ్లర్ దినేష్ పోగట్ పై అనర్హత వేటు వెనుక కచ్చితంగా ఏదో కుట్ర ఉందని,ఆమెను పోటీల నుంచి తప్పించడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినేష్ పోగట్ ఫైనల్ బవుట్ ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న సమయంలో పోగొట్ పై అనర్హత వేటు వేయడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని అన్నారు.స్వర్ణ పథకం లేదా కాంస్య పథకం ఖాయం అనుకున్న సమయంలో ఫైనల్ బోటు ముందట 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉందని సాకు చూపి అనర్హత వేటు వేయడం సమంజసం కాదని ఆయన మండి పడ్డారు.పొగట్ పై అనర్హత వేటు తనను చాల బాధించిందని కన్నీటి పర్యంతమయ్యారు.23 సంవత్సరాల సుదీర్ఘ క్రీడా కెరియర్లో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొంటే తప్పా ఈ స్థాయికి చేరుకోలేరని ఆ కష్టం,భాద క్రీడాకారులకే తెలుస్తుందని అన్నారు.100 గ్రాముల బరువును తగ్గించుకునేందుకు ఒలంపిక్ కమిటీ ఒక అవకాశం ఇచ్చి ఉండాల్సిందన్నారు. బంగారు పతకవేటలో ఉన్న వినేష్ పోగట్ లాంటి అథ్లెట్ల విషయంలో ఎప్పటికప్పుడు బరువు చూడాల్సిన కోచ్ లు, న్యూట్రిషనిస్ట్,సహాయ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమై ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై భారత రెజ్లింగ్ సమాఖ్య పూర్తి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.దేశానికి పథకం అందించడం కోసం పోగట్ చేసిన పోరాటం చిరస్మరణీయమని,ఎన్నటికీ మరువలేనిదని ఆయన అభిప్రాయపడ్డారు.

## సదరన్ క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళ, బుధ, శుక్రవారం క్రమంగా సదరన్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్, డిఆర్డిఓ నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు అర్హత సర్టిఫికెట్స్ కొత్తవి, రెన్యువల్ పొందేందుకు ముందుగానే మీ సేవ కేంద్రాలలో ఆగస్టు మాసమునకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. నిర్ణయించిన తేదీల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రిలో హాజరు కావాలసి ఉంటుందన్నారు. ఈ నెల 13, 20, 27వ తేదీలలో కంటి, శారీరక మానసిక వికలత్వం గల వారికి, 14, 21, 28వ తేదీలలో శారీరక వికలత్వం గల వారికి, 9, 16, 23, 30 తేదీన చెవిటి మరియు మూగ వికలత్వం గల వారికి క్యాంపులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. క్యాంపుకు హాజరైన వారికి అదేరోజు సదరం సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛదనం - పచ్చదనం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ అధ్వర్యంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటోర్స్ కళాశాలలోని చెత్తా, చెదారం, పిచ్చి మొక్కలను తోలగించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లను నాటి సంరక్షించాలని, వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలు శుభ్రపరచడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవ కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో చంద్రమోహన్, సురేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పద్మ, పవన్ కుమార్, భాస్కర్, సత్యమ్మ, రాధిక పాల్గొన్నారు.

## బుద్ధారం గండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ గా పెంటారావు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండలం బుద్ధారం గండి శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్గా ఏ పెంటారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సభ్యులుగా తిరుపతయ్య మధుకర్ రావు బి రవి పి శ్రీనివాసులు బి వెంకటయ్య తార్యా నాయక్ పి లక్ష్మి బి భాగ్యమ్మ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ గా వెంకటేశ్వరి ఈవో రామేశ్వర్ శర్మ జూనియర్ అసిస్టెంట్ నాగేష్ మాజీ చైర్మన్ అచ్యుత రామారావు కృష్ణారావు జాంప్లా నాయక్ మాజీ సర్పంచ్ వెంకటయ్య మధుకర్ శివ తదితరులు ఉన్నారు.

## జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో పెళ్లి కూతుర్లకు పట్టువస్త్రాలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబుపేట మండల కేంద్రంలో శ్రీమతి చిర్ప లక్ష్మమ్మచిర్ప చెన్నయ్య కీర్తిశేషులు శాకనమోని చిన్నయ్య పద్మమ్మకుమార్తెల పెళ్లిళ్ల సందర్భంగా జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి ఆధ్వర్యంలో పెండ్లి కూతుర్లను చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగారావు రఘువీర్ శర్మ పుట్టి ఆంజనేయులు చెక్కల శివకుమార్ శాసనముని కృష్ణయ్య శాసనముని చెన్నయ్య శాసనమోని రాము పులి నాగయ్య రేకుల చౌడాపూర్ సత్యం పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రతతోనే రోగాల నివారణ

### జిల్లా పంచాయతీ అధికారి కృష్ణయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** పచ్చదనం పరిసరాల పరిశుభ్రత తోనే రోగాల నివారణ సాధ్యమని నాగర్ కర్నూల్ జిల్లా పంచాయతీ అధికారి కృష్ణయ్య అన్నారు. గురువారం స్వచ్ఛ దానం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొత్త కుంటపల్లి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని విధంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. మొక్కల పెంపకం తోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని అన్నారు. చెట్లను మనం పెంచితే అవి మనం జీవించడానికి ఆయుష్షు నిస్తాయని అన్నారు. జీవరాశి, మానవాళి మనుగడకు మూల కారణమైన పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు పాటుపడాలని, విధిగా మొక్కలను నాటి భావి తరాలకు బంగారు భవిత ఇవ్వాలని అన్నారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని కాపాడు కోవడం మన బాధ్యత అని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఆంజనేయులు ఎంపీఓ చంద్రశేఖర్,ఏపీఓ ఇమాం ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం లింగోటం గ్రామములోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులు గురువారం ఉదయం అల్పాహారం తీసుకున్న తర్వాత 34 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులను వెంటనే 108 వాహనం ద్వారా అచ్చంపేట పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి అచ్చంపేట పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రి కి చేరుకుని ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. ఆస్పత్రిలోని వైద్యాధికారులతో వారికి అందిస్తున్న చికిత్స తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతము 34 మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వారిని ఈరోజే డిశ్చార్జ్ చేస్తామని తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని భయపడాల్సిన పనిలేదని విద్యార్థుల తల్లి తండ్రులకు తెలియజేశారు. అనంతరం బల్మూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బల్మూర్ ప్రాథమిక ఆరోగ్య పరిధిలో అమలవుతున్న వైద్య కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని ప్రసాద్ గదిని, స్టోర్ రూమ్ , పరీక్షించి మందుల సరఫరా గురించి అడిగారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచనలు తెలియజేశారు. తదుపరి అచ్చంపేట నియోజకవర్గం లోని ఉప్పునుంతల మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించి వైద్య అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ తారా సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ భూపాల్, డాక్టర్ బికు నాయక్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అశోక్ ప్రసాద్, డిపిఎమ్ఓ మధుమోహన్, శ్రీను తదితరులు ఉన్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- ధరణి భూ సమస్యలు పరిష్కరించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం బాల్ నరసింహ




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ తెలకపల్లి మండల నిర్మాణం కౌన్సిల్ సమావేశం తెలకపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ హాజరై మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసే పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ తెలుకపల్లి మండలానికి ఘనసీయమైన చరిత్ర సిపిఐ పాత్రని ఆయన అభినందించారు. గ్రామ గ్రామాన సిపిఐ శాఖ సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు గా కొనసాగుతూనే ప్రజా సమస్యల పైన పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. ప్రధానంగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ 15వ తేదీ నాటికి క్రాప్ లో తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొంతమంది రైతుల పేర్లు తప్పుగా ఉన్నాయని రుణమాఫీ కాలేదని చాలామంది రైతులు ఆవేదన చెందుతున్నారు. కాబట్టి బ్యాంకులలో అప్పు తీసుకున్న రైతులందరికీ రేషన్ కార్డుకు సంబంధం లేకుండారుణమాఫీ వర్తింపజేసే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ధరణి సమస్యలో ఉన్న భూములు తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం రెవెన్యూశాఖ అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్ జిల్లా నాయకులు శంకర్ గౌడ్ మండల సిపిఐ కార్యదర్శి రవీందర్ మండల సమితి సభ్యులు విష్ణు డి బిచ్చయ్య యువజన నాయకులు అంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ
- జిపి సిబ్బందికి ఐడెంటి బీమా కార్డుల పంపిణీ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రగడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ అన్నారు గురువారం మండల కేంద్రంలో తెలకపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామాలలో మంచినీటి వాటర్ పైపులైన్ లీకేజీ లేకుండా చూసే విధంగా మరియు మురికి గుంటల దగ్గర ఆయిల్ బా ల్ వాటర్ ట్యాంకిలో బ్లీచింగ్ పౌడర్ ఇలాంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సీజన్ వ్యాధు వ్యాప్తి చెందాకుండా చూడాలని వారు కోరారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు ఐడెంటి కార్డులు మరియు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ బాండ్ లను అందజేశారు. జిల్లాలో అన్ని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి%డ% ప్రధానమంత్రి సురక్షిత భీమా %డ% పోస్టల్ బీమా 520 గ్రామపంచాయతీల ఖర్చుతో రూపాయల బీమాను చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేముల భాస్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం -సూపర్వైజర్ కే పద్మ





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ కే పద్మ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనములో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను, తల్లిపాలు ఇవ్వడానికి ప్రోత్సహించడం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టార్ సూపర్వైజర్ కే పద్మ మరియు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి.నిరంజన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గర్భవతి కాన్పు అయిన వెంబడే మొదటగా వచ్చే లేత పసుపు పచ్చని పాలు ముర్రు పాలు అని వీటిని శిశువు పుట్టిన గంటలోపే తప్పనిసరిగా పట్టించాలని ఇలా పట్టించినట్లయితే ఆ బిడ్డకు జీవితాంతం ఏ రోగాల బారిన పడకుండా, వ్యాధి నిరోధక శక్తి పెరిగి అన్ని రోగాల నుండి రక్షణ ఇస్తుందని తెలిపారు. తల్లిపాలు కూడా తల్లికి బిడ్డకు ప్రేమ అనుబంధం పెరుగుతుంది. తల్లిపాలలో కల్తీ లేదని పైసా ఖర్చు లేకుండా బిడ్డకు పట్టించవచ్చని తెలిపారు. కేవలం ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అందులో బిడ్డకు సరిపోయిన మినరల్స్ వాటర్ , విలువైన పోషకాలు అందుతాయి కాబట్టి ఆరు నెలలు అవే పాలు ఇవ్వాలని తెలిపారు. ఆ తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇస్తూ అనుబంధ ఆహారం పాలామృతము మనం ఇంట్లో తయారు చేసుకున్న పండ్ల గుచ్చు లాంటివి తినిపించాలని తెలిపారు అంతేకాకుండా తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకు గర్భాశయ క్యాన్సరు రొమ్ము క్యాన్సరు రాదని తల్లులు నాజూగ్గా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేముల భాస్కర్ వివిధ సెంటర్ల అంగన్వాడీ ఉపాధ్యాయులు అక్బరీ ,లక్ష్మి ,చంద్రకళ రామచంద్రమ్మ ,రాధలు తల్లులు మమత, రజిత, మాధవి.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు



నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు ఫీవర్ సర్వే లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో మరియు బీసీ కాలనీలోని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ దగ్గర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువ ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, కార్యాలయ సిబ్బంది వెంకటయ్య, శివశంకర్ పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సులకు అందని జీతాలు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం గత 5 నెలల కిందట ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్టాఫ్ నర్సులను నియమించింది నారాయణ పేట ఏరియా ఆసుపత్రిలో 100 మందికి పైగా స్టాఫ్ నర్సులు పనిచేస్తున్నారు అందులో 40శాతం మందికి 4 నెలలు గడుస్తున్నా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం వెంటనే స్టాఫ్ నర్సుల కు జీతాలు చెల్లించాలని కోరుతున్నారు.

## కొల్లూరులో పండుగ సాయన్న జయంతి వేడుకలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** కొల్లూరు హనుమాన్ దేవాలయ ఆవరణంలో దళిత బహుజనుల ఆశాజ్యోతి రాబిన్ హుడ్, ధీరుడు, వీరుడు, కొల్లూరు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని మేరుగొనిపల్లి నివాసిగా గొప్ప మహనీయుడుగా పేరొందిన పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.పలువురు నాయకులు మాట్లాడుతూ పండుగ సాయన్న బీద వర్గాల వారికి ఎనలేని సేవలు చేసి తినడానికి తిండి గింజలు లేనివారిని,ఆడ పిల్లలకు పెండ్లీలు చేసి ఆదుకున్న మహానుభావుడు అని కొనియాడారు.పండుగ సాయన్న ఆశయ సాధనలో పనిచేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు.ఈ కార్యక్రమములో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్,మాజీ సర్పంచులు రఘుగుప్త,రాజు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసుయాదవ్, ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీను,గోపాల్, కృష్ణయ్య, నర్సింలు, ఎల్లయ్య, కమలాకర్, చిట్టయ్య, బెస్త గోపాల్, శేఖర్,కుమార్, లక్ష్మయ్య, చెన్నయ్య, పండుగ యాదయ్య, రాములు, కోట్ల గోపాల్ గౌడ్, వెంకటయ్య డబ్బాజాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయంలో జూనియర్ అసిస్టెంటుగా శ్రీకర్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ కార్యాలయంలో నూతన జూనియర్ అసిస్టెంటుగా శ్రీకర్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి శ్రీకర్ ను విధులలో చేర్చుకుని భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి శ్రీకర్ కు ఆలయ అధికారిక వ్యవహారాలపై ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని సూచించారు.

### గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. - సిఐటియు



**పాలమూరు మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని ఆధ్వర్యంలో గురువారం భూత్పూర్ మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలన్నారు. కనీస వేతనం ఇవ్వాలని, జీవో నెంబర్ 51, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో 60 ని అమలు చేయాలని, ఈఎస్ఐ పీఎఫ్ గ్రాటిటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని మండల పరిషత్తు పర్యవేక్షకులు విజయ్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి,యూనియన్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేరళ వయనాడ్ వరద బాధితులకు విరాళాలు సేకరించారు.

### కనీస వేతనాలు ఇవ్వండి
### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణలోని గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు జంగయ్య, కృష్ణయ్య, సాయిలు, నాగయ్య ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక క్రమశిక్షణ అవసరం-రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** గురువారం పాలమూరు యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీ మరియు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా జాతీయ వెబినార్ ను నిర్వహించాయి.భారతదేశ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ సహకారంతో ఆర్థిక సాధికారత మరియు ఆర్థిక సేవలలో కెరీర్ అవకాశాలపై ఒక రోజు జాతీయ వెబ్నార్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని, కొంత డబ్బును మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టాలని, సిష్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ లో పొదుపు చేయాలని, నిర్దిష్ట కాలపరిమితి తర్వాత రిటర్న్స్ అధిక మొత్తంలో ఉంటాయని, కొద్ది కొద్దిగా డబ్బులు పొదుపు చేసి, వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు.వక్త సూర్యకాంత్ శర్మ మాట్లాడుతూ , మ్యూచువల్ ఫండ్స్లో పెట్టుబడి పెట్టడానికి మీరు సరైన కంపెనీలో సరైన సమయంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు ఆర్థిక క్రమశిక్షణను కలిగి ఉంటారని,ఆర్థిక అక్షరాస్యత సాధించి,పెట్టుబడి నిర్ణయాన్ని కెరీర్ ప్రారంభం నుంచే ప్రారంభించాని, చిన్న పెట్టుబడి పథకం (సిప్) విద్యార్థులు 100 రూపాయలతో ప్రారంభించి ఆర్థికంగా ఎదగవచ్చు నని,రైతులు కిసాన్ పత్ర, జాతీయ పొదుపులు, పోస్టాఫీసు పథకాలు మరియు మ్యూచువల్ ఫండ్లను ఉపయోగించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం లో ఈరోజు గౌరవ అతిథి డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, ప్రిన్సిపాల్, ముఖ్య వక్త శ్రీ సూర్యకాంత్ శర్మ, మాజీ డిజిఎం సెబి, కన్వీనర్ డా.అర్జున్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్, కో-కన్వీనర్, డా. కె. నాగసుధ, హెచ్.ఓ.డి. మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీలు జావీద్, డా.ఎం.అరుంధతి రెడ్డి లు, 259 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ మొక్కల తొలగింపు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** హరితహారంలో భాగంగా గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాటిన కోనో కార్పస్ మొక్కలను జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులో తొలగించే కార్యక్రమాన్ని గురువారం వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి చేపట్టారు. పర్యావరణానికి హాని చేయడంతో పాటు ప్రజల శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు కారణమవుతుందనే కోనో కార్పస్ మొక్కలను తొలగిస్తున్నామని 24 వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని పద్మావతి కాలనీ రోడ్లవెంబడి,పార్కుల్లో ఈ మొక్కలను దశలవారీగా తొలగిస్తామని,అనంతరం ఆక్సిజన్ అందించి,ఆరోగ్యాన్ని పెంపొందించే మొక్కలను నాటి గ్రీన్ వార్డుగా రూపొందిస్తామని ఆయన తెలిపారు.రోడ్డుపైన గుంతలను తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించారు. కాలనీలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కాలనీలోని నీరు నిలువ ఉన్నచోట దోమల నివారణకు ఆయిల్ బాల్ వేసి నివారణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జైపాల్ రెడ్డి, వంశీ, వెంకటేష్, వేణు, శేఖర్, మల్లేష్ గౌడ్ , అంజిబాబు,రాధాకృష్ణ, అప్సర్, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి శిక్షణ కొరకు ఆన్లైన్ దరఖాస్తులు కోరుతున్నట్లు బిసి స్టడీ సర్కిల్ కె .రాములు ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి శిక్షణ కొరకు బీసీ నిరుద్యోగ యువతి, యువకులు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ నందు మూడు నెలల ఉచిత శిక్షణ మరియు నెలకు రూ.4000 స్టైఫెండ్ , స్టడీ మెటీరియల్, భోజన వసతి, టీషర్టు, బ్యాగ్, టూల్ కిట్, సర్టిఫికెట్, జాబ్ ప్లేస్మెంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ మరియు డిప్లొమా పాస్ అయ్యి, 18 నుండి 25 సంవత్సరాల వయసు గలవారు, కులం సర్టిఫికెట్స్ మరియు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల లోపు అర్హత గల వారై ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకొను అభ్యర్థులు టిజి బిసి స్టడీ సర్కిల్ వెబ్సైట్ లో ఈ నెల 8వ తేదీ నుండి 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కోర్సుల వివరాలు రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, డిష్ వాషర్, ఎయిర్ కండిషనర్ రిపేర్, ఇన్స్టాలేషన్ గ్యాస్ చార్జింగ్, ఎల్ టి వి, ఓ ఎల్ ఈ డి మానిటర్, మైక్రోవేవ్ ఓవెన్, వాటర్ ప్యూరిఫైర్, బేసిక్ హెచ్ ఏ రిపేర్ మరియు ఇన్స్టాలేషన్. జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఇతర వివరములకు ఫోన్ నెంబర్ 08546-293022 సంప్రదించాలన్నారు.

## 4వ రోజు మున్సిపల్ కార్మికుల నిరసన



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తమ న్యాయమైన డిమాండ్లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన దశల వారి ఆందోళనల గురువారం నాలుగవ రోజు కొనసాగింది. జడ్చర్ల మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల దశల వారి పోరాటం నాలుగో రోజు సందర్భంగా ఉదయం 5 గంటలకు హాజరు పాయింట్ల వద్ద (కావేరమ్మ పేట, జడ్చర్ల) కార్మికులను కలుసుకుని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కేశవులు, పట్టణ అధ్యక్షుడు మహేష్, ఆర్గనైజేషన్ కార్యదర్శి కృష్ణ, జిల్లా అధ్యక్షుడుఆకుల వెంకటేష్ లు మాట్లాడుతూ గత 3 రోజుల నుండి మున్సిపల్ కార్మికులు విధుల్లో భాగంగా బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతున్నామని అన్నారు. ఆందోళనలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నము భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతామని, పాలకులకు, అధికారులకు కనువిప్పు కలిగించాలని కోరుకుంటూ కార్యక్రమం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నర్సమ్మ, శ్యామల, జంగమ్మ, అంజమ్మ, లక్ష్మమ్మ, యాదగిరి, వెంకటేష్ , ఆటో డ్రైవర్లు శివ,కృష్ణయ్య, గిద్ద శంకర్ పాల్గొన్నారు.

## ఈ నెల 12 నుంచి హజ్రత్ రవూఫ్ బాబా ఉర్సే షరీఫ్ వేడుకలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం వీరన్నపేటలోగల హజ్రత్ సయిద్ మహ్మద్ రవూఫ్ బాబా దర్గా 46వ ఉర్సే పరీఫ్ వేడుకలను ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా ముతవల్లీ మహ్మద్ అబ్దుల్ గఫూర్ నియాజీ అన్నారు. దర్గా ఆవరణలో గురువారం ఉర్సే షరీఫ్ వేడుకల పోస్టర్లను మతపెద్దలు ఆల్ ఇండియా సున్ని ఉల్ మా మషాయాఖ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి మౌలానా మొహెసిన్ పాషా ఖాద్రీ, మౌలానా వారిస్ పాషా ఖాద్రీ షర్ఫీ, మహ్మద్ ఇబ్రాహీం ఖాద్రీ షర్ఫీ (ఖాదిమ్ దర్గా), మొయిజుద్దీన్ ఖాద్రీ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముతవల్లీ మాట్లాడుతూ 12వ తేదీ రాత్రి 7.30 గంటలకు గుస్లే షరీఫ్ (జలాభిషేకం), 9 గంటలకు జల్సా పైజానే అవులియల్లా ధార్మిక సభ ఉంటుందని తెలిపారు. సభలో ప్రముఖ ధార్మికవేత్త మౌలానా సయ్యద్ అజీజుల్లా ఖాద్రి, మౌలానా మొహసిన్ పాషా ఖాద్రీ పాల్గొని సందేశాలు ఇస్తారని తెలిపారు. వేడుకల్లో ప్రధానఘట్టమైన గంథోత్సవ ఊరేగింపు ఈనెల 13వ తేదీన సాయంత్రం 5.30 గంటలకు ఉంటుందని, ఇషా నమాజ్ అనంతరం దర్గాలో పూలు చాదర్లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామని తెలిపారు. రాత్రి 10 గంటలకు మహిఫిలే సమా ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 14వ తేదీన రాత్రి 7 గంటలకు దీపారాధన (చిరాగా) నిర్వహిస్తామని తెలిపారు. అవంతరం నాతియ ముషాయిరా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15న ఉదయం 9 గంటలకు ఖత్మే ఖురాన్, మహిఫిలే ఖుల్, ప్రార్థనలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ యూసుఫుద్దీన్ ఖాద్రీ, హాఫిజ్ మహ్మద్ బిలాల్, మకీన్ అన్సారీ పాల్గొన్నారు.

## పలు వివాహ మరియు నామకరణ కార్యక్రమాలకు హాజరైన సరితమ్మ



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రేవులపల్లి, అనంతపూరం గ్రామంలో నామకరణ మహోత్సవంలో పాల్గొన్నారు అలాగే గద్వాల్ పట్టణంలో వివాహ మహోత్సవ కార్యక్రమాలకు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్యా వారితో పాటు పద్మా వెంకట్ రెడ్డి, అమరవాయి కృష్ణ రెడ్డి,వెంకట్ రెడ్డి, మధుసూధన్ బాబు, కుర్వ శ్రీను, డి.ఆర్.శ్రీధర్,సురేష్, చిన్నాపాడు ఆంజనేయులు, పెద్దపాడు తోట రాముడు, అంజిరెడ్డి, ఆంజనేయులు, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, పల్లాన్న, రంగస్వామి గౌడ్, అనంతపురం రాముడు, బిల్డర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్రోస్కోప్ వితరణ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని గుడేబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మైక్రోస్కోప్ ను అందజేశారు. ప్రధానో పాధ్యాయులు గణేష్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల కు సబ్జెక్టు అవగాహన నిమిత్తం వసతులు మైక్రోస్కోప్ లేకపోవడంతో స్నేహ ఫౌండేషన్ చైర్మన్ రామ్ రెడ్డి ,డైరెక్టర్ రామేశ్వర్ రెడ్డి,వారికి తెలుపగా వెంటనే స్పందించి విద్యార్థులకు మైక్రోస్కోప్ తో పాటు నోట్ బుక్స్ ,బ్యాగులను వారు అందించిన్నట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ స్నేహ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ ఫౌండేషన్ సూపర్వైజర్ విష్ణు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, భాగ్యలక్ష్మి ,ఆనంద, సిఆర్పి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

### న్యావధుల రక్షణ చట్టం తెచ్చే వరకు పోరాటం

### న్యాయవాదుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్నాథ్ గౌడ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** తెచ్చే వరకు పోరాటం చేస్తామని న్యాయవాదుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్నాథ్ గౌడ్ అన్నారు. జనగాం జిల్లాలో మంగళవారం జరిగినటువంటి సంఘటనకు నిరసనగా రెండో రోజు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు నుండి తెలంగాణ చౌరస్తా వరకు చేరుకొని మానవహారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో న్యాయవాదుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నటువంటి పోలీసుల తీరు అత్యంత బాధాకరమన్నారు. పోలీసులు న్యాయవాదులు పరస్పరం ప్రజల కోసం పనిచేయాల్సి ఉండగా న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించి న్యాయవాద దంపతులపై దాడి చేయడం అత్యంత బాధాకరమన్నారు.దాడికి పాల్పడ్డ పోలీసులపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించాలని నినదించారు. ఇటువంటి సంఘటనలు కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది చంద్రమౌళి, జిల్లా న్యాయవాదుల సంఘం జ మాజీ అధ్యక్షులు అనంత రెడ్డి, న్యాయవాద సంఘం కార్యవర్గ సభ్యులు శివకుమార్, వినోద్, కృష్ణ, సీనియర్ న్యాయవాదులు జాకీర్, హనుమంతు, ఎ న్ పీ వెంకటేష్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

### - కాలువల వెంట ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి - ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గత మూడు రోజులుగా కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాలువలపై పర్యటిస్తూ, పంట కాలువలు, రెగ్యులేటర్లను కాలువల పటిష్టతను పరిశీలించారు. గోపాల్పేట మండలంలోని జాకీర్దర్ కాలువ గుడిపల్లి రిజర్వాయర్ డి8, డి5 ప్రధాన కాలువలతో పాటు బుద్ధారం కుడి ఎడమ కాలువల పరిశీలన, పెద్దమందడి, ఖిల్లా ఘనపురం, మామిడమాడ నేరుడు చెరువు, మున్ననూర్, తిరుమలాపూర్, చందాపూర్, ఖాన్ చెరువు, కాలువల నిర్మాణాల పరిశీలనను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడుతూ... 15 రోజుల వరకు రైతులకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని అధికారులు నిరాటంకంగా నీటిని విడుదల చేయాలని వారిని ఆదేశించారు. కాలువల వెంట ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిధుల మంజూరి గురించి ఆలోచించకుండా పనులు చేయాలని నిధుల గురించి తను చూసుకుంటానని ఎమ్మెల్యే అధికారులకు భరోసా కల్పించారు. రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడకూడదని నియోజకవర్గ పరిధిలోని ప్రతి చెరువుకు నీరందించేందుకు తాను వ్యక్తిగత బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.

## ఆక్స్ఫర్డ్ బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్.

### - అస్వస్థతకు గురైన 40 మంది విద్యార్థులు.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ఆక్స్ఫర్డ్ బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో గురువారం పాఠశాలలో గల హాస్టల్ లో విద్యార్థులు ఉదయం చపాతి పెసరపప్పు తిన్న 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వెంటనే పాఠశాల యజమాన్యం అస్వస్థతకు గురైన విద్యార్థులను అంబులెన్స్ లో అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని తమ పిల్లల వద్దకు చేరుకుని పరామర్శిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వైద్యులు విద్యార్థులను పరీక్షించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ గౌరీ శంకర్ ఆసుపత్రికి చేరుకుని జరిగిన సంఘటనను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు వివరించారు. ఉదయం చపాతి పెసరపప్పు విద్యార్థులు తిన్నారని ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు కడుపునొప్పి వాంతులు అవడంతో ఆసుపత్రిలో చేర్చారని సమాచారం ఎమ్మెల్యేకు అందించారు. ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## డయల్ - 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలి - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రజలు ఆపదలో ఉపయోగించే డయల్ – 100 కాల్స్ పట్ల తక్షణమే నిర్ణీత సమయంలో స్పందించాలని, ఎలాంటి ఆలస్యం చేయకుండా సిబ్బంది లేదా అధికారులు సంఘటన స్థలానికి చేరి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయి పోలీస్ అధికారులతో ఈ నెల 6 న డిజిపి హఫ్ ఇయర్లీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత దగ్గరగా చేర్చి మెరుగైన సేవలను అందించేందుకు ఆయా కమిషనరేట్ ల సీపీలకు , జిల్లాల ఎస్పీ లకు ట్రాఫిక్ నియంత్రణ , డయల్ – 100 కు తక్షణమే స్పందించడం, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచడం, సిబ్బంది సంక్షేమం, పోలీస్ వాహనల నిర్వహణ, ప్రాపర్టీ నేరాల చేధన , నియంత్రణ, ఎన్ బీ డబ్ల్యూఎస్ సర్వ్ చేయడం, అధికారులు, సిబ్బందిని గ్రామాల ప్రజలతో కమ్యూనికేషన్ పెంచుకోవడం వంటి అంశాల పై సూచనలు చేసిన సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయా అంశాలను మరింత మెరుగు పరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ.... పోలీస్ అధికారులు,సిబ్బంది తమ పరిధిలో ఎక్కడ ఏమీ జరిగిన వెంటనే పోలీస్ లకు సమాచారం అందించేలా ప్రజలతో కమ్యూనికేషన్ పెంచుకోవాలని తద్వారా నేరాలను ముందే అంచనా వేసి నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. పబ్లిక్ కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజిబుల్ పోలీసింగ్ ను మరింత పెంచాలని, లా అండ్ ఆర్డర్ కు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే అంచనా వేయగలగాలని సూచించారు. జిల్లా లో ట్రాఫిక్ ను ఇంకా క్రమబద్ధీకరణ చేయాలని, జిల్లాలో అవసరమైనా చోట ట్రాఫిక్ జంక్షన్ ల ఏర్పాటు ప్రదేశాలను గుర్తించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని తో రిసెప్షనిస్ట్,అధికారులు గౌరవంతో మెలగాలని, వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారి సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కలిగించాలని అన్నారు. ఈ సమీక్షలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ డిఎస్పీ వెంకటేశ్వరరావు, డి సి ఆర్ పి డి ఎస్ పి కృష్ణ కిషోర్, ఎస్బి ఇన్స్పెక్టర్ ముని, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్, వనపర్తి సిఐ నాగభూషణం, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు పాల్గొన్నారు.

## కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తా - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని 9వ వార్డు లోని చర్చి వెనకాల కాలనీలో వర్షపు నీరు ఆగి రోడ్డుపై పిచ్చి మొక్కలు పెరిగి అస్తవ్యస్తంగా ఉందని, వర్షాకాలంలో కనీసం మనుషులు నడవడానికి కూడా లేదని వర్షపు నీరు రోడ్డుపైనే నిలుస్తుందని, దోమలు కుట్టి రోగాల బారిన పడుతున్నామని, కాలనీలో రోడ్డు, డ్రైనేజీ కాలువలు మంజూరు చేయించి తమ సమస్యను పరిష్కరించాలని, అలాగే తాత్కాలికంగా రోడ్డుపై మొరం వేసి కనీసం నడవడానికి అయినా దారి ఏర్పాటు చేయాలని కాలనీవాసులు నవీన్, ఆనంద్, బాలమ్మ , కిష్టమ్మ, నర్సమ్మ లు గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి వారు తమ ఆవేదన వ్యక్తపరిచారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ నేను మీ వాడిని అని ఆ ఏరియాలో ఎక్కడ ఏముందో నాకు బాగా తెలుసు అని ఈ రెండు రోజులలో మీ సమస్య పరిష్కరించి మీకు దారి ఏర్పాటు చేస్తానని, హామీ ఇవ్వడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తపరిచారు. అంతకుముందు శబరీ కాలనీ, ఎల్లమ్మ కుంటల ద్వారా వస్తున్న మురుగు కాలువ నీరు అంబేద్కర్ నగర్ కాలనికి రావడంతో కాలనీ వాసులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాలనీ వాసులు ఎమ్మెల్యేకి తెలియజేయగా వారు తక్షణమే స్పందించి మున్సిపాలిటీ కమీషనర్, సంబంధింత అధికారులతో కలసి అంబేద్కర్ నగర్ లో పర్యటించి మురుగు నీటి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, కొత్త కాలువ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి - ఎంపీడీవో జానయ్య





**కృష్ణ మేజర్ న్యూస్ :** వర్షాకాలం నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో జానయ్య సూచించారు. గురువారం మండల పరిధిలోని గుడెబల్లూరు లో నాల్గవ రోజు కొనసాగుతున్న స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి అధికారులతో కలిసి పురవీధులలో తిరుగుతూ ఇంటింటికి వెళ్లి జ్వర సర్వే చేపట్టారు. అనంతరం ప్రతి వార్డులో మురికి కాలువల్లో పూడిక తీయడం, వర్షపు నీరు నిల్వ ఉంచకుండా ఇతర ప్రాంతాలకు మళ్లించెలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. దోమల వృద్ధిని నిరోధించడానికి ఆయిల్ బాల్స్ వదలడంతో పాటు డ్రైనేజీల పై బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా అపశుభ్రమైన ప్రదేశాలలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, కంపచట్లను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, పంచాయతి కార్యదర్శి ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉందేకోడ్ శ్రీ ధనలక్ష్మి దేవాలయానికి పునర్నిర్మానం కొరకు భారీ విరాళాలు....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలపరిధిలోని ఉందేకోడ్ గ్రామంలో 12 13 14 తేదీల్లో అమ్మవారి ప్రతిష్ట మరియు బ్రహ్మోత్సవాలు కార్యక్రమం నిర్వహించనున్నారు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనీ అమ్మవారి ఆశీస్సులు పొందాలని అమ్మవారి గ్రామ కార్య నిర్వాహకులు తెలిపారు. అలాగే అమ్మవారి దేవాలయం పున నిర్మాణం కొరకు గురువారం పెద్ద సంఖ్యలో విరాళాలు అందజేశారు గ్రామ పెద్దలు బి ఉమాపతి. 21000 రూపాయలు, .ఉప్పరి బాలప్ప 20222 రూపాయలు, మంగలి రఘు 11000 రూపాయలు, ఉప్పరి కేశవులు 11వేల111 రూపాయలు, డాక్టర్ నరసన్న గౌడ్ 11వేల 111లు, టి శర్మ 5000,దూది చెన్నప్ప 10 వేల116 రూపాయలు. గుడి నిర్వాహకులకు అందజేశారు. ఇంకా విరాళాలు అందజేసే వారు, ఈ బ్రహ్మోత్సవాలు ముగించలోపు నిర్వాహకులకు అందజేయాలని కోరారు.

## మహబూబ్నగర్ రూరల్ మండల కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల నిరసన




**పాలమూరు మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మహబూబ్నగర్ రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు ఒకరోజు సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు.ధర్నానుద్దేశించి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో ప్రకారంగా కనీస వేతనం 18000 తక్షణము అమలు పరచాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ,పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాటివిటీ, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులందరినీ యధావిధిగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, సిఐటియు జిల్లా నాయకులు రాజ్కుమార్ ,సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బా జుల పాండు, అంకర్లశ్రీశైలం, బ్యాగరి మొగులయ్య, సాకలి ప్రవీణ్ , వలిగిరి సత్యం ,కృష్ణయ్య, రాములు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనే భవిష్యత్తు మార్గాలు

## తల్లిదండ్రులను గురువులను గౌరవించాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో కీలకమని ఆ దశలోనే క్రమశిక్షణతో భవిష్యత్తు మార్గాలను సుగామనం చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు గురువారం బుద్ధారం గండి లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలను ఆయన సందర్శించారు క్రమశిక్షణతో మంచి అలవాట్లను నేర్చుకోవాలని విద్యార్థి దశలోనే సమయస్ఫూర్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు పాఠశాల ఉపాధ్యాయురాలతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణం చేపడుతున్నామని బుద్ధారం గండి ప్రాంతం విద్యానిలయాల కు స్థావరంగా మారబోతుందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సత్య శిలారెడ్డి పర్వతాలు జైపాల్ రెడ్డి పెంటారావు ప్రిన్సిపల్ ఆరోగ్యం

## సీజనల్ వ్యాధులపై అవగాహన



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహంలో గురువారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ వీణ వర్షాకాలంలో డెంగ్యూ ,చికెన్ గున్యా, మలేరియా,అతిసారా వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తలు తీసుకోవలసిన , ప్రతి శుక్రవారం డ్రై డే ని పాటించడం పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, దోమ కాటు వలన వచ్చే రోగాలు, నీరు కలుషితమైతే వచ్చే రోగాలు వీటన్నింటి గురించి క్షుణ్ణంగా ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సద్గుణ , వైద్యాధికారి డాక్టర్ వీణ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ , సూపర్వైజర్ ఓం ప్రకాష్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### పోలీస్ లపై చర్యలు తీసుకునే వరకు నిరసనలు కొనసాగిస్తాం

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే, వెంకటరమణ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పోలీసులపై చర్యలు తీసుకునే వరకు నిరసనలు కొనసాగిస్తామని కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుల కే, వెంకటరమణ తెలిపారు. జనగామలో న్యాయవాద దంపతులపై పోలీసులు చేసిన దాడికి నిరసనగా రెండవ రోజు గురువారం కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులకు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రమణ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడి చేసిన జనగామ పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్సై ల పై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, న్యాయవాదుల రక్షణకై అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, న్యాయవాదులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్, మల్లేష్, న్యాయవాదులు, ఏ, వెంకటేశ్వరరావు, జే, లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి, జమీల్, నాగరాజు, జయంత్, రామ్ గోపాల్, ముకరాల మల్లేష్, శ్రీకాంత్, ప్రశాంత్, ఏ, మల్లేష్, శేఖర్, శ్రీను, సత్యం నాయక్, అడ్వకేట్ క్లర్క్ బాలస్వామి, సాయిలు తదితరులు ఉన్నారు.

## ఈనెల 11న మాదిగల విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి - ఎమ్మార్పీఎస్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఆగస్టు 11న అచ్చంపేట పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల విజయచార్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను అచ్చంపేట మండలం లింగోటం గ్రామంలో విడుదల చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ నెరవేరిందని, అందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణాల్లో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, సుధాకర్, బాలస్వామి, మసన్న, జగదీశ్వర్, చంద్రశేఖర్, రాజశేఖర్, ఉదయ్, పరశురాం, మహేష్, ముసలయ్య, దేవేందర్, చిరంజీవి, నడిపయ్య పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం ఒక అరగంట పరిసరాల పరిశుభ్రతకు కేటాయించండి ఆరోగ్యంగా జీవించండి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో దోమల నివారణ కొరకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్రతి ఇంట్లో తమ పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చూసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం లో భాగంగా గురువారం ఆరోగ్య సంరక్షణ దినోత్సవం గా పాటిస్తూ స్థానిక మహిళా సమాఖ్య భవనంలో మహిళా సమాఖ్య సభ్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ.... సోమవారం నుండి ప్రారంభమైన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం రేపు డ్రై డే వరకు నడుస్తుందన్నారు. నిలువ నీటిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కారకులైన దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెందుతాయని వాటిని నివారించడానికి పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవడం ఒక్కటే మార్గమని తెలిపారు. అందువల్ల ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరూ డ్రై డే లో భాగస్వాములై నిలువ నీటిని శుభ్రం చేసుకునే విధంగా మహిళా సంఘాల సభ్యులు చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఇంట్లో కనీసం ఒక మొక్క నాటి వాటిని సంరక్షించే విధంగా అవగాహన కల్పించాలి. తమ ఇళ్ళలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుండా అవగాహన కల్పించాలని, కూరగాయలకు ఎంటి నుంచి సంచి తీసుకువెళ్లడం, ప్లాస్టిక్ బాటిల్, గ్లాసులు వాడకపోవడం పై అవగాహన కల్పించాలన్నారు. శ్రమదానం ద్వారా తమ కాలని, వార్డుల్లో ఉండే ప్రభుత్వ భవనాల పరిసరాల్లో చెత్త, పిచ్చి మొక్కలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మహిళా సంఘాలకు విశేష ప్రాముఖ్యత ఉందనీ దాదాపు లక్షల మంది మహిళలు మహిళా సంఘాల్లో ఉంటారు. అందువల్ల మహిళా సమాఖ్య సభ్యులు ప్రతి మహిళ సంఘం సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్ మాట్లాడుతూ.... దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి ప్రాణాంతక అంటు వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సి. ఈ. ఓ యాదయ్య, పి.డి. డి.ఆర్డీఓ ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, డా. సాయినాథ్ రెడ్డి, మండలం నుండి ముగ్గురు చొప్పున మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలోని నాగవరం శివారు ఉరగుట్ట వద్ద కొత్తగా నిర్మితమైన జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. జిల్లాలో వీధి కుక్కల సంతతిని తగ్గించడానికి రోజుకు కనీసం 10 కుక్కలకు జనన నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని నలుమూలల నుండి వీధి కుక్కలను తీసుకు వచ్చి సురక్షితమైన పద్ధతిలో శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఎనిమల్ వెల్ఫేర్ కేర్ సెంటర్ ఏజెన్సీతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలు, సిబ్బందిని సమకూర్చుకోవాలని మున్సిపల్ కమిషనర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని సూచించారు.శస్త్ర చికిత్స అనంతరం వారం రోజులు అక్కడే వాటి ఆరోగ్య సంరక్షణ చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. శస్త్ర చికిత్సలు గురువారం నుండి ప్రారంభించాలని సూచించారు. – **డంపింగ్ యార్డులో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ ను వినియోగంలోకి తీసుకురావాలి :** సెగ్రిగేషన్ షెడ్ ను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసి ప్లాస్టిక్ ను అమ్మేయడంతో పాటు తడి చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ నుండి రోజుకు ఉత్పత్తి అయ్యే చెత్త ఎంత, ఎన్ని క్వింటాళ్ల చెత్తను సేకరిస్తున్నారు అని పూర్తి వివరాలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా బయో మైనింగ్ ను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జడ్పి సీఈవో యాదయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి కలెక్టర్ వెంట ఉన్నారు.

## బుద్ధారం గండిని టూరిజం హబ్ గా మార్చేందుకు కృషి చేస్తా

### ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ ఏర్పాటుకు పూర్తయిన సర్వే - ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మార్చేందుకు కృషి చేస్తా నని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు గురువారం గండి ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బుద్ధారం గండిలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు కోసం భూ సర్వే పూర్తి అయిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు పర్యటక శాఖ నుంచి ఇప్పటికే రెండు కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు వచ్చాయి త్వరలోనే హరిత హెూటల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఉంటుందని ఆయన వివరించారు ఆలయ కమిటీ సభ్యులకు శాలువలు పూలమాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను వేద మంతులతో ఆశీర్వదించారు ఎమ్మెల్యే వెంట ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు కోటీశ్వర్ రెడ్డి అచ్యుత రామారావు ఆర్ వెంకటయ్య మధుకర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలు గుర్తించి పరిష్కరిస్తాం....

## మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వార్డులో నెలకొన్న సమస్యలు గుర్తించి పరిష్కరిస్తామని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డు, హరిజనవాడ, సుభాష్ నగర్ కాలనీలలో వార్డు కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు తో కలిసి వీధి, వీధి తిరుగుతూ ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు పరిశీలించి త్వరలో పూర్తిచేసే విధంగా కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మబ్బు సాయిల్, దున్న సురేష్, దొడ్డి రవి, వెంకటేష్, ఆనంద్, చందు, రాకేష్, నరేందర్, రాము, పవన్, రియాజ్, సుబ్బు, షమీం, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456